# నిజాయితీగా పనిచేసి.. ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి

## ప్రజా పాలన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాపాలన సమీక్షా సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

ఉప్పల్, డిసెంబర్ 27 : అధికారులు నిజాయితీతో పని చేస్తూ, ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు. బుధవారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు చేరేలా చేపట్టనున్న దరఖాస్తుల ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజాపాలనకు సంబంధించిన విధివిధానాలపై చర్చించారు. ప్రజల కోసం పని చేస్తూ, ప్రజల విశ్వాసం పొందుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. సేవలు అందించడానికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కలిసి పనిచేస్తూ, ప్రజలకు పథకాలు అందేలా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు డి.జయరాజ్ కెన్నడి, ఎన్.లక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు శ్రీనివాసు, ముకుందరెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్, శాంతిసాయిజెన్ శేఖర్, బొంతు శ్రీదేవి, పన్నాల దేవేందర్‌రెడ్డి, జెర్రిపోతుల ప్రభుదాస్, రజితారెడ్డి, చేతన, స్వర్ణరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కేపురం, బండ చెరువుల పరిరక్షణే లక్ష్యం

## గుర్రపుడెక్కను తొలగించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి



ఆర్కేపురం చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి , అధికారులు

నేరేడ్‌మెట్, డిసెంబర్ 27: మల్కాజిగిరి నియోజకవర్గంలోని నేరేడ్‌మెట్ డివిజన్ ఆర్కేపురం చెరువు, వినాయకనగర్ డివిజన్‌లోని బండ చెరువుల స్థలాల పరిరక్షణ, వాటి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కార్పొరేటర్లు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఆయన ఆ చెరువులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్కేపురం చెరువు సుందరీకరణ పనులు వేగవంతంగా చేపట్టాలని, గుర్రపుడెక్క, దోమల బెడద, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బండ చెరువు సమీపంలోని పలు కాలనీల ప్రజలు దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని .. ఆయా సమస్యల పరిష్కారానికి వివిధ శాఖల అధికారులు కృషి చేయాలని అన్నారు. చెరువుల్లో గుర్రపు డెక్కను తొలగించి, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో కలిసి ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మురుగేశ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్దం పరశురాంరెడ్డి, రావుల అంజయ్య, అమీనొద్దీన్, ఢిల్లీ రమేశ్, చిన్నయాదవ్, నవాబ్, బాలరాజ్, సంతోష్, పేపర్ శ్రీను, బాలకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

చర్లపల్లి, మల్లాపూర్, డిసెంబర్ 27 : ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. హెచ్‌బీకాలనీ డివిజన్, కృష్ణానగర్ కాలనీలోని శ్రీ రంగగిరి రంగనాథస్వామి ఆలయంలో జరుగుతున్న ధనుర్మాసోత్సవాల్లో భాగంగా బుధవారం జరిగిన ఆలయ నిత్య కైంకర్య పూజల్లో స్థానిక కార్పొరేటర్లు ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..నియోజకవర్గ పరిధిలోని ఆలయాల్లో సౌకర్యాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు . మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు జంపాల్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు, పూజారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారికి సత్కారం

ఉప్పల్, డిసెంబర్ 27 : నాచారం డివిజన్ హెచ్‌ఎంటీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి సన్మాన సభను నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యేను కాలనీవాసులు సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

## చర్లపల్లి డివిజన్‌లో ప్రజా పాలనకు సర్వం సిద్ధం

మల్లాపూర్, డిసెంబర్ 27 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమానికి చర్లపల్లి డివిజన్‌లో సర్వం సిద్ధం చేశామని స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. బుధవారం చక్రీపురంలో ఆమె మాట్లాడుతూ.. అన్ని వర్గాల పేదలకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని, చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా వంటి పథకాల కోసం రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జిరాక్స్ వంటి పత్రాలను జత చేసి ఏర్పాటు చేసిన కేంద్రాల్లో అందించాలని ఆమె కోరారు.

## ఆర్టీసీ బస్సు ఢీ.. గుర్తు తెలియని వ్యక్తి మృతి

మల్కాజిగిరి, డిసెంబర్ 27: ఆర్టీసీ బస్సు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. బుధవారం సాయంత్రం మల్కాజిగిరిలో రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి సంబంధీకులు ఎవరైనా ఉంటే పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

ఉప్పల్, డిసెంబర్ 27 : నాచారం డివిజన్‌లో మంజూరు చేసిన నిధులు, కొత్తగా మంజూరు చేయించాల్సిన పనులపై బుధవారం అధికారులతో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ సమీక్షించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పనులు, శాంతిగార్డెన్స్‌కు వెళ్లేదారి పనులు, వార్డు కార్యాలయం నుంచి ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీహాల్ వరకు, తదితర ప్రాంతాల్లో చేపట్టాల్సిన పనుల వివరాలు తెలుసుకున్నారు.



చిలుకానగర్ డివిజన్‌లోని బాలాజీ ఎన్‌క్లేవ్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు గుమ్మకొండ వేణుగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం అయ్యప్ప మహాపడిపూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ , నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, కొకొండ జగన్, కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు ఓంకార్‌సింగ్, కాలనీవాసులు రమణ, సాయి, అయ్యప్ప స్వాములు హాజరయ్యారు. *– ఉప్పల్, డిసెంబర్ 27*



నేరేడ్‌మెట్ డివిజన్, జీకే కాలనీలోని శివసాయి దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి మండలపూజను గురుస్వాములు వైభవంగా నిర్వహించారు. ఈ పూజకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మీన, బీఆర్ఎస్‌నేతలు రావుల అంజయ్య, శ్రీనివాస్ రెడ్డి, రమేశ్, మధుసూదన్‌రెడ్డి , స్వాములు హాజరయ్యారు.*– నేరేడ్‌మెట్, డిసెంబర్ 27*

## హాషిష్ ఆయిల్ స్వాధీనం.. ఇద్దరు అరెస్టు

మల్కాజిగిరి, డిసెంబర్ 27: నిషేధిత హాషిష్ ఆయిల్‌ను నిల్వ ఉంచిన ఇద్దరిని మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ సింగ్ కథనం ప్రకారం.. బోయిన్‌పల్లి హస్మత్‌పేటకు చెందిన గోపగోని విశాల్, బండరి రవితేజ స్నేహితులు. ఈ ఇద్దరు గత కొంతకాలంగా హాషిష్ ఆయిల్‌ను విశా ఖపట్నం నుంచి తీసుకువచ్చి ఇక్కడ విక్రయిస్తు న్నారు. విశ్వసనీయ సమాచారంతో పోలీసులు అల్వాల్ కానాజీగూడ ఇన్సూరెన్స్ కాలనీలో నిల్వ ఉంచిన హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకుని, వారిద్దరిని అరెస్టు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## క్రిస్మస్ గిఫ్టులు అందజేత

మల్కాజిగిరి, డిసెంబర్ 27: క్రీస్తు బోధనలు ఆచరణీయమని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం వెంకటాపురం డివిజన్ దినకర్‌నగర్‌లోని క్రైస్తవ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ గిఫ్టులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ మృత్యుంజయ, కార్పొరేటర్ సబితాకిశోర్, అనిల్‌కిశోర్, సతీష్, పరమేశ్, ప్రవీణ్, ప్రేమ్, శశి, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## అశోక్‌నగర్ గీత పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గం

మల్లాపూర్, డిసెంబర్ 27 : మల్లాపూర్ డివిజన్, అశోక్‌నగర్ గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా బింగి పాండుగౌడ్, పోలగోని సంజీవ గౌడ్‌లు ఎన్నికయ్యారు. సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా ఎడ్ల శ్రీను, డైరెక్టర్లుగా భీమగోని కిష్టయ్య, భిక్షపతిలు ఎన్నికైనట్లు మేడ్చల్ జిల్లా సీనియర్ కోఆపరేటివ్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, రాజవర్ధన్‌లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాండుగౌడ్, సంజీవగౌడ్‌లు మాట్లాడుతూ ..గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని, ప్రభుత్వ పథకాలు గీత కార్మికులకు వర్తింప చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

### ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 27: కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో ప్రజా పాలన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా పాలన దరఖాస్తులో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత వివరాలు స్పష్టంగా లేవని అన్నారు. దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని, కొర్రీలు పెట్టి తిరస్కరించవద్దని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఉద్యమకారులను గుర్తించడానికి పోలీసు కేసులు ప్రమాణికంగా తీసుకోవడంతో ఉద్యమం చేసినవారికి అన్యాయం జరుగుతుందని అన్నారు. వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబితాకిశోర్ మాట్లాడుతూ.. కార్పొరేటర్లకు ప్రజా పాలన ఫైల్‌ను అందజేయలేదని, దరఖాస్తు తెలుగులో ఉందని, ఉర్దూ, ఇంగ్లీష్‌లో లేకపోవడంతో మైనారిటీలు ఏలా దరఖాస్తు చేస్తారని ప్రశ్నించారు. వినాయక్‌నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. కాలనీలను అలాట్ చేసేటప్పుడు కార్పొరేటర్ల సలహాలు తీసుకోవాల్సిందని, అనంతనగర్ కాలనీని రేణుకా నగర్ సెంటర్‌కు అలాట్ చేయడంతో దాదాపు మూడు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందని అన్నారు. స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. పూర్తి స్థాయిలో గైడ్‌లైన్స్ రాలేదని సర్దిచెప్పారు. 28నుంచి జనవరి 6వరకు ఉదయం 8 నుంచి 12గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6గంటల వరకు దరఖాస్తులు చేసుకోవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి, అల్వాల్ డీసీలు రాజు, శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు సునీతారాముయాదవ్, మీనాఉపేందర్ రెడ్డి, శ్రవణ్, క్యానం రాజ్యలక్ష్మి, సునీతాయాదవ్, శాంతిశ్రీనివాస్ రెడ్డి, సబితాకిశోర్, తదితరులు పాల్గొన్నారు.

**BEFORE THE HONOURABLE CO-OPERATIVE TRIBUNAL OF TELANGANA STATE AT HYDERABAD**
**□.P.N□. 16 OF 2023**
**BETWEEN:**
**Viswa Bharathi Mutually Aided Cooperative Credit Society Ltd, Regd. No. AMC/ HYD(U) MACS 2002(69) /Credit, R/o.#2-2-1132/10A, Opp: SBI, Shivam Road, New Nallakunta, Hyderabad- 500044. Rep by its Chief Executive Officer. Sri.K.Dayanand.**
**...Petitioner**
**AND**
**Sri.Etikala Balakrishna & Others**
**...Respondents**
**To:**
1. Smt. Etikala Shankaramma, W/o. Etikala Venkataiah, Aged about:60 Years, Occ: Housewife R/o.H.No. 30-570, Shiva Nagar Colony, Kanajiguda, Alwal, Secunderabad - 500015.
...Respondent No.3 (MAIN OP)
2. Sri. Nagarapu Krishna Murthy, S/o.N.Manik Prabhu, Aged About:36 Years, Occupation: Private Employee, R/o. H.No.4-3-505, Hanuman Tekdi, Troop Bazar, Hyderabad-500001.
..Respondent No.4 (MAIN OP)
The above named petitioner filed a petition in OP.No. 16 of 2023 U/S 37(1) of TS Mutually Aided Co.operative Societies Act 1995 Claiming for Rs.13,96,907/- (Rupees. Thirteen Lakhs Ninety Six Thousand Nine Hundred and Seven only) as on 31.05.2023 against all the respondents, and filed a petition IA No. 179 of 2023 for taking steps for paper publication in local news paper. The Honourable Co.op Tribunal allowed the IA No. 179 of 2023 on 18.12.2023 and thus posted the matter on 10.01.2024 at 10.30 AM for the appearance of respondent no. 3 & 4 of the above. If you fail to appear in person or through an Advocate, you will be set ex parte and the matter will be decided in your absence.
//BY ORDER OF THE COURT//
Sd/-**RAHUL KANDHARKAR,** Advocate
Office at 3-1-80/A, Esamiya Bazar, Kachiguda, Hyderabad-500027. Mobile: 9908624087.
Email: rahul@rahullawoffices.com.